# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సిఆర్డీఏ)

**కమిషనర్ కార్యాలయము**
5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం
అమరావతి – 522237

**ప్రచురణార్థము**
**తేదీ:** 26.02.2026

సిఆర్డిఏ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకున్న యువత

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (APCRDA) ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి & శిక్షణ శాఖ సౌజన్యంతో తుళ్లూరులోని సిఆర్డిఏ స్కిల్ హబ్ ప్రాంగణంలో గురువారం జాబ్ మేళా జరిగింది. ఈ మేళాలో సాండ్‌స్పేస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, మాస్కాఫ్ టెక్నాలజీస్, ECOMAC కన్‌స్ట్రక్షన్ కెమికల్ మాన్యుఫ్యాక్చరర్, SBI కార్డ్స్ – Innovsource సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్., LMS -టాటా ఎలక్ట్రానిక్స్, ఈనాడు, క్యేస్ కార్ప్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొన్నాయి. 500కి పైగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. జాబ్ మేళాకు 318 మంది అభ్యర్థులు హాజరు కాగా..జాబ్ మేళాలో 104 మందికి ఉద్యోగాలు లభించాయి. మరొక 31 మంది తదుపరి రౌండ్లకు ఎంపికయ్యారు.

కార్యక్రమంలో APCRDA సోషల్ డెవలప్మెంట్ విభాగ DCDO బొర్రా శ్రీనివాసరావు, సీనియర్ లైవ్‌లీహుడ్ ఆఫీసర్ శంకర్, జూనియర్ లైవ్‌లీహుడ్ స్పెషలిస్టులు క్రాంతికుమార్, వెంకటేశ్వర్లు, వరాహ నరసింహం, CRDA విలేజ్ ఫెసిలిటేటర్లు పాల్గొని జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించారు. జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థుల సౌకర్యార్థం సిబ్బందిని నియమించి రిజిస్ట్రేషన్, ఇంటర్వ్యూల నిర్వహణ ప్రక్రియను సాఫీగా నిర్వహించడం జరిగింది. ఉద్యోగాలకు ఎంపికైన పలువురు అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు APCRDA అధికారులు అందజేశారు.

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సిఆర్డీఏ**

# Andhra Pradesh Capital Region Development Authority (APCRDA),

**Office of the Commissioner,**
5th Floor, Rayapudi Post, Thullur Mandal, Amaravati – 52223


**Press Release**
Date: 26.02.2026

**Job Mela Organised at CRDA Skill Hub to Facilitate Employment for Skilled Youth; Over 100 Candidates Selected Across Sectors**

The Andhra Pradesh Capital Region Development Authority (APCRDA), in coordination with the Department of Skills Development & Training, Government of Andhra Pradesh, and the AP State Skill Development Corporation (APSSDC), successfully conducted a Job Mela at the Amaravati Skill Hub, Thullur. The initiative aimed at strengthening employment opportunities by connecting skilled candidates with leading industry partners across the Amaravati Capital Region.

A total of 318 candidates participated in the recruitment drive, with prominent organisations including SandSpace Technologies Private Limited, Macsoft Technologies, ECOMAC Construction Chemical Manufacturer, SBI Cards – Innovsource Services Private Limited, LMS – Tata Electronics, Quess Corp Limited, and Eenadu taking part in the hiring process. The Job Mela recorded encouraging outcomes, with 104 candidates selected and 31 candidates shortlisted for further stages of recruitment across sectors such as IT, Digital Marketing, Construction, Banking, Electronics Manufacturing, Media, and Technical Services. Out of the 104 candidates finally selected, 20 candidates received on-the-spot offer letters during the Job Mela.

The event witnessed active engagement from candidates possessing diverse educational qualifications ranging from 10th Class, ITI, Diploma, and Intermediate to Degree and B.Tech, reflecting the growing demand for skill-based employment opportunities in Amaravati and surrounding regions. On-spot selections were made for several roles, including Branch Relationship Executive, Factory Supervisor, Technical Field Staff, Electronics Manufacturing roles, Media positions, and various corporate support functions, highlighting the effectiveness of the Skill Hub as a platform for industry–academia linkage.

The Job Mela was efficiently coordinated by Placement Officer Aruna Kumari, with active support from DCDO B. Srinivasa Rao, Senior Livelihood Specialist Shankar, and Junior Livelihood Specialists M. Kranthi Kumar, N. Venkateswarlu, S. Varahanarasimham of APCRDA and village facilitators. Special arrangements were made to ensure a smooth registration and interview process for all participants, facilitating an organised and candidate-friendly recruitment environment at the Amaravati Skill Hub. Through such initiatives, APCRDA continues to promote skill development, enhance employability, and support inclusive economic growth within the Amaravati Capital Region.

**Commissioner's Office,**
**APCRDA**

ఈనాడు
epaper.eenadu.net

# జాబ్ మేళాకు స్పందన

**తుళ్లూరు, న్యూస్‌టుడే:** ఏపీ సీఆర్డీఏ ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, శిక్షణ సంస్థ శాఖ సౌజన్యంతో గురువారం తుళ్లూరులోని స్కిల్ హబ్ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించారు. 318 మందిలో 104 మందికి ఉద్యోగాలు లభించాయి. ఎస్‌బీఐ కార్డ్స్, సాండ్ స్పేస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, మాస్‌కాఫ్ టెక్నాలజీస్, ఎకోమ్యాక్ కన్‌స్ట్రక్షన్, టాటా ఎలక్ట్రానిక్స్, క్వెస్ కార్ప్, ఇన్నోసోర్స్ సర్వీసెస్ తదితర కంపెనీలు పాల్గొన్నాయి. ఏపీ సీఆర్డీఏ సామాజిక అభివృద్ధి విభాగం డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు, సీనియర్ లైవ్‌లీహుడ్ ఆఫీసర్ శంకర్, క్రాంతి కుమార్, వెంకటేశ్వర్లు, నరసింహం, సీఆర్డీఏ ఫెసిలిటేటర్లు తదితరులు పాల్గొన్నారు.

**మేడికొండూరు, న్యూస్‌టుడే:** స్థానిక ఎన్‌ఆర్ఐఐటీ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ చూపారు. కళాశాలలో గురువారం హైదరాబాదుకు చెందిన మదర్సన్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. పాలిటెక్నిక్ విభాగానికి చెందిన 38 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్‌బాబు, ప్రిన్సిపల్ సంజయ్, వైస్ ప్రిన్సిపల్ మనోహర్, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ రవికుమార్ వారిని అభినందించారు.



నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులతో సీఆర్డీఏ, కంపెనీల ప్రతినిధులు

Date : 27/02/2026 EditionName : ANDHRA PRADESH( AMARAVATI GUNTUR ) PageNo :